# సరళ-రేఖలు

బి. చంద్ర

సరిగ్గా నా ముందు పడి భళ్ళున పగిలిపోయింది గ్లాసు. పగిలిన గాజుపెంకులనాజూకు దనం, ఆ పగిలిన తీరుచూస్తే, ఆ గ్లాసు చాలా అందమైందిగా వుండి వుండాలనిపించక మానదు. అది కిందపడి పగిలినట్టుగా కాక నా గుండెల మీదపడి పగిలినట్లనిపించింది, యింకా చెప్పాలంటే పగిలింది గ్లాసుకాదు నా గుండె.

అలాపగలడానికి కారణాలు వెతుక్కుంటూ పోతే.... ఆ.... సరిగ్గా జ్ఞాపకం రావడంలేదు... బహుశ, నా స్నేహితుడు వేణు, వాడి చురుకైన, తొందరపడి తీసుకున్న నిర్ణయం కావచ్చు. ఇక్కడ నిర్ణయం అంటే మరోటి గుండెల్లో గుచ్చుకుంటుంది

ఆ గదిముందు దట్టంగా విస్తరించిన జాజిమల్లె పందిరి పగటిపూట ఎంత చల్లటినీడ! అచ్చం సరళ కళ్ళలాగా- రాత్రయితే మట్టుకు, ఎంత కమ్మని సువాసన! బాగా పన్నెండు గంటల రాత్రిలో హేమంత్‌కుమార్ సంగీతంలాగా, సరళ పెద్దకళ్ళని విప్పార్చి రెప్పల్ని రెపరెపలాడించినప్పటి భావసందేశాల్లాగా! ..నీళ్ళపంపు చెడిపోయినప్పుడు బావి గిలకచప్పుడు అప్పట్లోనేకాదు యిప్పటికీ నా మనసు పొరల్లో రవి శంకర్ సితారలాగా....

అవునూ....? ఈరోజు, ఈక్షణం, యిలా కమ్మగా కళ్ళు మూసుకోడానికి, ఆ బాధలో సుఖాన్ని బొట్టు బొట్టుగా పిండుకు తాగడానికి ఎంత పెట్టి పుట్టుండాలి. అందరికీ సాధ్యమయ్యేదేనా ఈ యోగం?

వేణు ఒక్క సి. ఎ. కోర్సుతోనే నాకంటే సీనియర్ కాదు, అనుభవంలో, మాటల్లో, ఇన్స్పిరేషన్‌లో -ఒహాశేమిటి? యీ క్షణం నేననుకున్న ప్రతి ఆలోచనా, మాటా చిరునవ్వుతో తాపీగా అవలోకించి నింపాదిగా చెప్పగలడు-వెరీనైస్ వైబ్రేషనిష్టు.

నేను చిన్నప్పటి నుంచీ పారసైట్‌ని ప్రతి విషయంలోనూ. హైదరాబాద్‌లో నన్ను దిక్కులు చూడ నీయకుండా అప్రెంటిస్ దగ్గర్నుంచి సి.ఎ సునాయాసంగా ముగించిన ఆ రోజులు.... కలకత్తా రాంప్యారీ డబుల్ చీటా పాన్ అంటే ఏమిటి? పానీపూరీ, ప్లాజాలో మార్నింగ్‌షోలు-ఆల్ఫాలో చికెన్ బిరియానీ, టాంక్ బండ్ మీద సాయంకాలాల విహారాలు. రవీంద్ర భారతి రస తరంగిణుల మధ్య స్నానాలు. ఎన్నెన్ని ఎన్నెన్ని! ఇరానీ హోటల్లో ఆధా చాయ్-ఎంత సుఖం.

ప్రపంచం మనుషులు, మనుసులూ అన్నీ కలపి ఓ పెద్ద పజిల్. చాలా మందిని చూస్తూ వుంటాము. రాత్రిళ్ళు అరుగుల మీద కూర్చుని నింపాదిగా చుట్టలు వెలిగించో, భోజనంచేసి త్రేనుస్తూనో ఆ అన్నీ చూసే యింత వాళ్ళమయ్యాం. మీరేం చూశారర్రా అని అంటే ఆ అన్నీ చూడ్డం అంటే ఏమిటో అప్పుడు అక్కడే వుండి వాళ్ళ మాటలు వింటున్న వాళ్ళకి ఏమాత్రం బోధపడదు. అన్నీ చూసాం అని చెప్పే వ్యక్తి చూసింది, అక్కడే ఉన్న అదే వయసు గల ఆసామి చూసిందీ ఎప్పటికీ ఒక్కటి మాత్రం కాదు. నీలో పుట్టిన ప్రశ్నకి నీవే సమాధానం వెతుక్కోవాలి. అంతేగాని ఎదటి వాడి సమాధానం ఎప్పటికీ నీకు ఆన్సర్ కాదు—నాకూ, వేణుకూ యిలాంటి సంబంధమే వుండేది అప్పట్లో.

తనే నాకు అద్దెగది చూపించి "నీగది చాలా బాగుంటుంది" అంటాడు, అది నా గొప్పతనం లాగవుతుంది. యిదేమాట అతనితో అంటే గర్వంగా నాకేసి చూస్తూ బిగ్గరగా నవ్వుతాడు. ఏ క్షణంలో ఎవడికయినా చటుక్కున విశాఖపట్టణం జ్ఞాపక రాగలదు.

టాస్ గెలిచి ఆటలో ఓడిపోవడం జరిగితే అనుభవం .... C. A. ఫస్టియర్‌లో ఓసారి షాపింగ్ కెళ్దాంరా అంటూ నన్ను లాక్కుపోయాడు. ఒకటిన్నర మైలు తిరిగి తిరిగి ఎగ్జిబిషన్ గ్రౌండ్ చేరుకున్నాం- చెయ్యిపట్టి బరబరా యీడ్చుకొంటూ పోయి ఒక మ్యూజిక్ సెంటర్ వద్ద ఆగాడు. లోపలకెళ్ళాము. "మైనే కహీం దిల్ ఖో బైఠేం సంగ్ కిసీకో హమ్ ఖో బైఠేం" ముఖేష్ గొంతు తెరలు తెరలుగా ఆ ప్రదేశాన్ని కమ్ముకుంటూంది. ప్రసాద్ సంగీత సముద్రంలో మునిగిపోతూ రెండు పెద్ద నక్షత్రాలాంటి కళ్ళని చూసాను. ఆ కళ్ళు ఎంత గొప్పగా వున్నాయంటే సృష్టి చేసే అద్భుతాలలో కళ్ళనిర్మాణానికి జోహారు లర్పిస్తూ వందేళ్ల జీవితాన్ని నిర్వికారంగా చాలించుకోవచ్చు ననిపించింది.

ఏ నిశ్శబ్ద ప్రపంచాల మధ్య
ఏమిటి నీకళ్ళు మాట్లాడుతున్నాయి?
ఎన్ని పూర్వజన్మల స్మృతుల జాడలు
ఈ క్షణంలో నీ కనురెప్పల నీలి నీడలు

తిలక్ యిలాంటి కళ్ళని చూసే రాసేడేమో నన్న అనుమానం కూడా కలిగింది. అప్పుడే మొదటిసారిగా స్త్రీని చూసినట్లు ఫీలయ్యాన్నేను నేను. వెంటనే ఓ నిస్పృహ ఆలోచింది. తిరిగి ఈజీవితంలో ఆ అమ్మాయిని చూడగలనా, కనీసం అటువంటి కళ్లుగల అమ్మాయి నయినా చూడగలనా అని. అఫ్‌కోర్స్ అది సాధ్యం కాదని కూడా అప్పుడే నిర్ధారించు కున్నాను. సరిగ్గా అక్కడే నేను టాస్ గెలిచాను. నేను తరువాత అద్దెకు తీసుకున్న ఇంటిపై భాగంలోనే ఆ అమ్మాయి నివాసం. ఆమె పేరు "సరళ."

ఉదయాన్నే లేవగానే గదిముందు రాత్రి విచ్చిరాలిపోయి మంచులో తడసిన మల్లెపూలని చూస్తున్నా, ఆ మల్లెల సౌందర్యంలోని మౌన సంగీతాన్ని ఆస్వాదిస్తున్న నా చూపులు క్షణకాలం ఆగిపోయాయి. ఘల్లుఘల్లని గజ్జల చప్పుడు కర్ణ పేయంగా వినిపించింది. ఆ చప్పుడు స్థాయిలోనే మెట్లు, దిగి ఆ దిగినంత వేగాన్ని అలా కొనసాగిస్తూ నాగది ముందునుండి వెళ్ళిపోయిందా అమ్మాయి. మంచు మల్లెల పరిమళంతో సహా నా చూపుల కొసలు, సర్వేంద్రియ యింగితజ్ఞానం ఆమె పాదాల చిన్నగ వెంటే వెళ్ళిపోయినట్లు వినిపించింది నాకు.

నన్ను ఎంత సేపటి నుండి గమనిస్తున్నాడో ఏమో! "ఏమిటి? అలా చూస్తున్నావు?" అన్నాడు వేణు.

నేను ఇంకా చిరు గజ్జెల మోతల అనుభూతిలోనే వుంటూ "ఈ రాలిపోయిన మల్లెపూలు యిపుడెందుకు పనికొస్తాయని దిగులుగా వుంది" అన్నాను.

సమాధానం నచ్చలేదు లాగుంది. "ఆ అమ్మాయి ఎవరనుకున్నావ్? మన ముంటున్న ఈ గది ఓనరుకూతురు తెలుసా??"

"అయితే భయపడాలా?"

"ఛఛ అదేంకాదు. నీకన్ని విషయాలూ ఇంట్రొడ్యూస్ చేయడం నాడ్యూటీకదా. ఇంకో విషయం తెలుసా? మనం ఎవరికీ భయపడనక్కర లేదు. మన జీవితమే మనల్ని భయపెట్టే భయంకర యంత్రం."

జీవితంమీద వేణు కామెంట్‌ని గురించి ఆలోచిస్తూనే ఆ తరువాత ఉదయ సమయాల్ని గడిపాను. ప్రతి ఉదయం ఒక వింతగా, ప్రతి సాయంత్రం రోతగా చాలా రోజులు దొర్లిపోయాయి.

వున్నట్టుండి ఓ రోజు ఆ చేదో సినిమాలో రాజకపూర్ లాగ అకార్డియన్‌తో వూడిపడ్డాడు వేణు. అడుగుపెట్టగానే "నీరూంలో వారం రోజులు అతిధిదేవుడిగా ఉండాలని వచ్చానోయ్" అన్నాడు.



సమాధానంగా "వారం తరువాత ... వ్వు వెళతానన్నా వెళ్ళనివ్వను. అదిసరే యీ అకార్డియన్ ఏమిటి? కొంపతీసి వాయిం... వా? ఎప్పుడు నేర్చుకున్నావు" అడిగాను.

అతను నా కేసి విస్మయంగా చూస్తూ " ... పును నిజమే, కొందరు కొంపతీసి వాయిస్తారు. కాని నేను కొంప చూసి వాయిస్తాను. అం...గానే అకార్డియన్ సరిగ్గా పట్టుకొని "టూంటేప ...వె ఖాబోనే ముఝుకో ఏ పిఖాయాహై ... రఫీ పాట వాయించడం మొదలుపెట్టాడు. ప...ము దాల తరువాత తేరుకున్నాను. సందేహం ...దు అద్భుతంగా వాయించాడు. అదేపాట ఆ...కరు వాత మరోన్నిసార్లు అతడు వాయిం...గా విన్నాను.

యథా ప్రకారంగా ఆరోజు వేణు ... గీత సముద్రం లోంచి తలముకక్లై గట్టుకు ...రు కునేసరికి అదే స్థితిలో గది గుమ్మం వ...దు వారగా నిలబడి ఉన్న వరళ ప్రత్యక్షమై...ంది. ఎంతసేపటి నుండి అక్కడ నిలబడి ఉందో ...ని ఇద్దరం ఒకేసారి ఒకర్నొకరు చూసుకోవ...కో కంగారుగా చివాల్న వెనక్కి తిరిగి ...కా మెట్టుక్కి వెళ్ళిపోయింది. వేణు మా...తం తన్మయత్వంతో ఇంకా రీమ్స్ మీద ... కదుపుతున్నాడు. నా మనసు క్రితం క్షణ... ఎలా శాశ్వతం చెసుకోవాలా అన్న ఆలో...న నలో పడిపోయింది.

మరుసటి రోజు

"బ్రదర్ నాకు నేర్చుకోవాలను ...నే నేర్పించవా?"

"ఏం అంత ఇంట్రెస్టుగా వుందా! "

"ఆఁ అవును, నేర్చుకొని ఒకర్ని ...ల వాలి మరి"

"ఏంటి? అకార్డియన్ వాయించేనా?

అవునూ....ఇదేమయినా ఫోనా డైల్ చేసి పిలిపించుకోడానికి."

"కరెక్ట్. ఈ విషయం చెప్పు ముందు.మనం ఓ నంబర్ డయల్ చేస్తాం. అవతల బెల్ మోగుతుంది-అయినా ఎంతసేపటికి రిసీవర్ ఎత్తక పోతే ఏమను కోవాలి ?"

"యిందులోఅనుకోడానికేముంది,ఆ యింట్లో ఎవ్వరూ లేకుండా వుండి వుండాలి. అలా కాని పక్షంలో అవతల వాళ్ళకి యివతలి మనిషిని గురించి పూర్తిగా తెలిసి వుండి కావాలనే రిసీవర్ ఎత్తకుండా వుండాలి."

"సరిగ్గా నేనూ నీలాగే అనుకున్నాను,కానీ అది నిజమైన ఫోను విషయంలో అయితే. అదే



హృదయం అయితేనో ! ?"

"అబ్బా-యిప్పటికి దార్లో కొచ్చావు."

"చూడబ్బాయ్ హృదయ ఫోనంటున్నావ్, అలాగయితే ఇక్కడ రెండు తెగలొస్తాయి మరి. మగ-ఆడ, మగ ఫోను మోగిందనకో ప మాత్రం ఆలస్యం లేకుండా రిసీవరు ఎత్తి మాట్లాడుతుంది. విషయం షరా మామూలే. ఇది తొంభై శాతం జరిగే తతంగం. యిహ ఏకోటిలో ఒక్కటి మాత్రం బుద్ధిగా "సారీ రాంగ్ నెంబర్ " అంటూ పెట్టేయడం జరుగుతుంది.

ఆడ ఫోను విషయం అలాక్కాదు. సామాన్యంగా ఎంత మోగినా సరే రిసీవర్ జోలికి వెళ్ళదు. ఒక వేళ తీయడం అంటూ జరిగితే ఇహ క్రెడిల్ మీద పెట్టే సమస్యే వుండదు. అలాంటి నెంబరు కావాలనే ఆడ ఫోను కోరుకుంటుంది. అంచేత తనకు ఏ నెంబరు కావాలో ముందుగానే నిర్ణయించుకొని ఆ నెంబరు నుండి కాల్ వచ్చేలా జాగ్రత్తపడుతుంది, మరీ మగ ఫోను బుద్ధావతారం అయితే తప్ప తను రింగ్ చెయ్యడం జరగదు. అవును ఏంటి సంగతి? ఫోను అన్నావ్, హృదయం అన్నావ్, ఎవరా ఆడ ఫోను! నెంబరెంత? పోనీ ఏ ఎక్చేంజ్, కాస్త చెబుదూ?" దాదాపు నా మీద కొచ్చినంత పనిచేసాడు.

కళ్ళు మూసుకుని సావధానంగా వింటున్న నేను. "అలాంటి దేమీలేదు. మొన్న ఓ కథ మొదలు పెట్టాను కదా...."

"కథలు రాసుకో అభ్యంతరంలేదు- కానీ



## లోకసంగీతం

దూరంగా ప్రాకే రాగాన్ని
నీ చెవి వద్ద కీడుస్తాను విను
ఏం వినిపిస్తుందో!
ఈ సంగీతంలో ధ్వనించే నవగీతం
మా నెత్తురు చుక్కలతో రాసినది
అది
తరతరాల
సాంప్రదాయ సంగీతం కాదు
నేటి వేడిగాలి
బాధామయ గీతం
నీ కింకా వినిపించ లేదా!

రోడ్డు పక్క చెత్తకుండీల కుక్కల
- చప్పుడు
ఆ కుక్కలతో కుస్తీ పడుతున్న
జాతీయుని చప్పుడు

కుష్టురోగి దేహమంతా అట్టలుగట్టి
వ్రేళ్ళు ఊడిపోయి
క్రిమి కీటకాలను
అదిలిస్తున్న చప్పుడు
వ్రేళ్ళ చప్పుడు
వేళ్ళను పేగులపై
సంగీతం మీటుతున్న
మురికివాడల చప్పుడు

పొలంలోని మట్టిబెడ్డల లోంచి
పుట్టిన రైతు
చెమటనీ
రక్తాన్నీ గేలి చేస్తున్న అధికారపు
చప్పుడు
వేశ్యల రోగిష్టి దేహాల రసిలో
పారుతున్న 'సమైక్యతా' చప్పుడు
'దేశవాళీ' భిక్షగాడు నడివీధిలో
నృత్యం చేస్తున్న చప్పుడు

మా 'ఖద్దరు బాబు'లు
ఎగిరేస్తున్న 'ప్రజాస్వామ్య' బావుటాలు
ఆ బావుటాలు వొడుపుతున్న
సిద్ధాంతాలు సుధా బిందువులు
'మూడు కోతుల' ముష్టి యుద్ధాలు
వాటి రక్తపు ఏరులు
గంగ యమున సరస్వతులు

నాదేశమా!
నిన్ను నడివీధిలో తాకట్టు బెడుతుంటే
బ్యాక్‌గ్రౌండ్ జాజ్ మ్యూజిక్ పలుకు
తున్న సామ్రాజ్యవాదులు

ఈ బడాచోర్ల చదరంగంలో
నీ మట్టిని మనుషులను
హర్రాజ్ పాడుతున్న
రాగం
రాగపు నొక్కుల ధ్వని
నీ కిప్పుడైనా వినిపించిందా ?

— ఒర్గిన్

చెప్పమాక" అంటూ అనుమానంవెలుబుచ్చాడు. ఇహ లాభం లేదని బొటన వేలు పైకిలేపి యింటి కప్పు కేసి చూపించాను.

అప్పుడు వేణు నాకేసి చూసిన చూపును యిప్పటికీ మరచి పోలేకున్నాను. ప్రతి మనిషి లోనూ మరో మనిషుంటాడని ఎందుకన్నారో అప్పుడర్థమైంది నాకు. యిదివరకెన్నడు అగు పించనంత భిన్నంగా ఉన్నాడా క్షణంలో వేణు.

"ఇంతకీ నీ అభిప్రాయం ఏమిటి?" అడిగాను.

"ముందు నీ విషయం చెప్పు" అన్నాడు.

"ఈ జీవితంలో C.A ముగించి పెళ్ళంటూ చేసుకోవడం జరిగితే సరళనే చేసుకోవాలనుంది. మరి.... ఈ విషయంలో నీ పూర్తి సహకారం వుంటుందని ఆశిస్తాను" అన్నాను.

పడుకుని వింటున్న వాడు మారు మాట్లాడ కుండా కళ్ళు మూసుకున్నాడు.

"ఏమంటావు గురూ" అంటూ రెట్టించాను.

"రేపు చెబుతాను" అంటూ అటు తిరిగి పడుకున్నాడు.

రేపు అంటే యింకా కొన్ని గంటలు తరువాత రాబోతుంది. ఆ రేపుకు ఇరవై నాలుగ్గంటలు వయసు. అబ్బో బోలెడు టైం వుందని ధీమాగా పడుకున్న నాకు ఆ రేపు జీవితాన్ని మార్చగలదనీ, అంతా తారుమారు చేయగలదనీ ఏమి తెలుసు? ఆ రోజు ఉదయం నాకంటే ముందుగా నిద్రలేచి నన్ను లేపి వెళ్ళి వస్తానని చెప్పి వెళ్ళడం, మగతగా నేను తలూపడం. యిప్పటికీ నాకు గుర్తే.

అంతే ఆ తర్వాత ఓ నెలరోజుల వరకు మనిషి జాడే లేదు. వాళ్ల బంధువుల యింటికీ వెళ్ళి వాకబు చేసాను. యింటి నుంచి ఉన్న పళాన రమ్మని ఉత్తరం వచ్చిందని చెప్పి వెళ్ళాడట. ఎందుకో వాళ్ల సమాధానం సంతృప్తి పర్చలేదు.

అపుడనిపించింది వేణుతో నా ప్రపంచం ఎంతనిండి పోయివుందో— ఏమీతోచక యింటి కొచ్చి ఎపుడో చదివి మధ్యలో ఆపివేసిన జేమ్స్ జాయిస్ నవల "యులిసిస్" తీసుకుని తిరిగి చద వడం మొదలు పెట్టాను. నాలుగు రోజుల తరు వాత ఓ సాయంత్రం హఠాత్తుగా వచ్చాడు. హాయ్ అన్న పిలుపులాంటి పిలుపుకు పుస్త కంలోంచి తలెత్తిన నేను అలాగే చూస్తుండి పోయాను. మనిషిలో చాలా మార్పులొ చ్చాయి. కాస్తహుందాతనం, అదో తరహా గంభీరత, ముఖంలో కొత్త వర్చసు.

"ఏంటి? అలా చూస్తున్నావ్?" అంటూనే "సారీ శేఖర్ ఈ విషయంలో నువ్వు నన్ను ఎక్స్‌క్యూస్ చెయ్యాలి"

"ఏ విషయంలో ?"


"మరోలా అనుకోనంటే చెప్తాను"

"అనుకుంటాను అంటే యిహ జీవితాంతం చెప్పవా? నువ్వు చెప్పకుంటేదాగే విషయమ యితే ఏమంత పెద్ద సంగతి కాదన్నమాట."

"అబ్బబ్బ చంపకు మాన్, అదిగో అలా

చూడకు. నీఒక్కడికేకాదు ఎవరికీ చెప్ప ేదు. ఆసలు టైం అంటూ వుంటే గదా. ాసం వెడ్డింగ్ కార్డులు కొట్టించుకో కుండా పెళ్ళి చేసుకుంటానని కలలో కూడా అనుకో ేదు. నా పెళ్ళి రంగరంగ వైభవంగా సుకు తుందని ఎవడో జ్యోతిష్యుడు చెప ్పడు. యిపుడు వాణ్ణి పట్టుకువాయించాలి - అలా చూడకు అవి ముందేచెప్పానా—మిగితా విష యాలు తీరిగ్గా చెబుతాను. నా పెళ్ళి నీవు లేకుండా జరిగిపోయినందుకు నేనుచాలా బాధ పడుతున్నాను. మాట్లాడుకుంటూ పోతే గాలా విషయాలొస్తాయి అవతల ఫస్టుషోకి టి ్ట్లు తీసుకోవాలి. శాంతిథియేటరు కొచ్చెయ్ మా మిసెస్‌ని అక్కడే పరిచయం చేస్తాను ఒకే త్వరగాతయారవు మరి. మర్చిపోయేవు ప్షో ఈ రోజు - రేపు కాదు." అంటూ వ రంత వేగంగా వెళ్ళిపోయాడు.

వాడు వెళ్ళిన వేపే చూస్తూ వాడు ప్పిం దాంట్లో విశేషాలు బేరీజు వేసుకుంటు ్నను. సరిగ్గా అప్పుడు పడింది నా ముందు గ్లాస పడి భళ్ళున పగిలిపోయింది. ఆ పగిలిన చప్పు ులో కొన్ని కొత్త వేదుపిజాలు స్ఫురించాయి ాలా అందమయిన గ్లాసు పడి పగిలిపోయింద అను కుంటూ పైకి చూసిన నాకు నీళ్ళు ండిన కళ్ళతో సరళ కనిపించింది.




ం ం ం

"మన జీవితమే మనల్ని భయపెట్టే భయం కర యంత్రం" అన్న వేణు యిపుడు ఎక్క డున్నాడో తెలీదు. ఈ అరవై ఏళ్ళ జీవితంలో కళ్ళు మూసుకుని నెమరు వేసుకునేందుకు ఏ తీ యని క్షణాలయినావున్నాయంటేఅ ఆగ్లాసు పగిలినప్పటి క్షణాలే-ఆ చప్పుడు వెనుక, నా తొలి, మరియు చివరి ప్రేమతాలూకు స్మృతులు నా ఒక్కడి వరకే అయినా మధురమయిన ఘడియలు. అవికళ్ళముందు కదులుతాయి. కానీ యిప్పటికీ నా గుండెను రంపపు కోత కోసే విషయం నా యింటికి రెండో వీధిలో "కుమారి సరళా కిడ్డీస్ హోమ్" అన్న అక్షరాల బోర్డు. ✻

గౌతమీ ప్రజా వైద్యశాల ఫోన్ : 53737

# డాక్టర్ సుంకు బలరామ్

L.A.M.& S. (మదనపల్లి కలెక్టర్)

డాక్టర్ జయసూర్యమార్గ్, రామకోటి, హైదరాబాద్-500 001

## మా క్యాంపుల వివరములు

| | | | |
|---|---|---|---|
| 1, 16వ తేదీ ఒంగోలు | : | గౌతమీ నర్సింగ్ హోమ్, తాతాబిల్డింగ్స్, పొట్టి శ్రీరాములు విగ్రహంవద్ద | ఉ॥7 30నుండిఉ॥ 9 30 |
| 1వ తేదీ గుంటూరు | : | కన్యకాపరమేశ్వరీ ఆలయములో | ఉ॥8 గం॥ నుండిమ॥ 2 గం |
| 1వ తేదీ విజయవాడ | : | శ్రీ బృందావన్ లాడ్జిలో | సా॥ 5 గం నుండి రా॥ 8 గం |
| 2వ తేదీ గుడివాడ | : | జిల్లా పరిషత్ బంగళాలో | ఉ॥ 8 గం నుండి మ॥ 12 గం |
| 2వ తేదీ ఏలూరు | : | శ్రీ ఆంజనేయస్వామి ధర్మశాల | మ॥ 1 గం నుండి 2-30 గం |
| 2వ తేదీ రాజమండ్రి | : | హోటల్ అప్సర | సా॥ 6 గం నుండి రా॥ 9 గం |
| 3వ తేదీ విశాఖపట్నం | : | హోటల్ మనోరమ | ఉ॥ 10 గం నుండి మ॥ 2 గం |
| 4వ తేదీ ఖమ్మం | : | మయూరా లాడ్జి | ఉ॥ 8 గం నుండి మ॥ 12 గం |
| 10వ తేదీ చిలకలూరిపేట | : | గంగాభవన్ లాడ్జి | మ॥ 1 గం నుండి మ॥ 3 గం |
| 25వ తేదీ నర్సరావుపేట | : | శ్రీనివాసాలాడ్జి | సా॥ 3 గం నుండి రా॥ 6 గం |
| 14వ తేదీ అనంతపురం | : | బృందావన్ లాడ్జి | ఉ॥ 8 గం నుండి మ॥ 12 గం |
| 15వ తేదీ తిరుపతి | : | హోటల్ విక్రం | ఉ॥ 8 గం నుండి మ॥ 12 గం |
| 15వ తేదీ పలమనేరు | : | ఆర్.అండ్ బి. ట్రావెలర్సు బంగళా | సా॥4గం నుండి 6 గం |

N,B, :- ప్రతి నెల తేది 1 2,3,4,10,14.15.25, మినహా మిగతా తేదీలలో డాక్టర్‌గారు హైదరాబాదులో వుంటారు.